


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 113 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం జూలై 08 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

- ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి
- వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



2 లో

**హైదరాబాద్,జూలై 7(సమయజ్యోతి):**

ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసు కున్నట్లే జాగ్రత్తగా చూసు కుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. మహిళలను కోటీ శ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టా మని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు.


# కెసిఆర్ తెలంగాణ జాగీరా

ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక

**జగిత్యాల,జూలై 7(సమయజ్యోతి):**

తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.



02

# ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

అబద్దాలతో సిఎం కాలక్షేపం

ఇటువంటి సిఎంను గతంలో ఎప్పడూ చూడలే

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):**




సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# ఉమ్మడి జిల్లాలకుపార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లనుప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):**

సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ–పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ–పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి – ఖమ్మం, సంపత్ కుమార్ – నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ – వరంగల్,పొన్నం ప్రభాకర్ – మెదక్, జగ్గారెడ్డి – హైదరాబాద్, కుసుమ కుమార్ – మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ – ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ – కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ – నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్



**సిమ్లా,జూలై7(సమయజ్యోతి):**

హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు– అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు– నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు– లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టు–కుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.



2లో.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్,జూలై7(సమయజ్యోతి):**

తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు.

మొదటి పేజీ తరువాయి

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.



మొదటి పేజీ తరువాయి

# ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ ద్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# వారసత్వ హక్కుల పత్రంగా రిజిస్ట్రేషన్

## వందరూపాయల నామమాత్రపు ఫీజుతో మ్యుటేషన్

## ఎపి సర్కార్ ప్రయత్నాలు

**అమరావతి,జూలై7(సమయజ్యోతి):**

ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఇప్పటికీ దీనిపై సిఎం అంగీకరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ పక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలుగా చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే.. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో పని చేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్రపు ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. ఇక రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాలు నమోదు ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఆ వెంటనే ఈ పాస్ బుక్ జారీ అవుతుంది. ఆ క్రమంలో వారసుల వద్ద నుంచి ఈ కేవైసీ సైతం తీసుకుంటారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. అందుకోసం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది.

# వల్లభనేని వంశీకి అస్వస్థత

## ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

**విజయవాడ,జూలై7(సమయజ్యోతి):**

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శ్వాస తీసుకోవడంలో వంశీ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన కుటు-ంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయన్ని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు- తెలుస్తుంది. మరికొద్ది రోజుల పాటు- ఆయనకు చికిత్స అందించాల్సి ఉంటు-ందని వంశీ కుటు-ంబ సభ్యులకు వైద్యులు స్పష్టం చేసినట్లు- సమాచారం. అయితే ఈ అంశంపై వైద్యులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది. దీంతో 137 రోజుల తర్వాత వల్లభనేని వంశీ ఇటీ-వల జైలు నుంచి విడుదలయ్యారు. అదీకాక అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇరు వర్గాల వాదనలను సుప్రీంకోర్టు విని.. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో సైతం వంశీకి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష నగదు, ఇద్దరు వ్యక్తుల షూరిటీ-తోపాటు- వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ వంశీకి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎంరేవంత్ రెడ్డి

## కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

## క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ,జూలై7(సమయజ్యోతి):**

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎంరేవంత్ రెడ్డి

తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

**న్యూఢిల్లీ,జూలై7(సమయజ్యోతి):**

దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది.

మొదటి పేజీ తరువాయి

# కెసిఆర్ తెలంగాణ జాగీరా

ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

## గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు-మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**కరీంనగర్,జూలై7(సమయజ్యోతి):**

తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు- చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో

జూలై 07.

సామాన్యుల సమస్యలను ఉన్నత అధికారులకు కూడా పరిష్కరించడంలో వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజంలో కీలకంగా మారిందని స్వామి వివేకానంద సొసైటీ నిర్మల్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర వక్తలు అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఉత్సవ్ బాంకెట్ హాల్‌లో ఇటీవల ఎన్నికైన నిర్మల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజాన్ని మార్చే శక్తి జర్నలిస్టులకు మాత్రమే ఉందని అన్నారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించిన వివేకానంద దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని వారు అన్నారు. ప్రజలను దేశభక్తితో నింపిన వివేకానందుడు మాకు ఆదర్శం అని వారు అన్నారు.వివేకానంద స్ఫూర్తితో మన ప్రాంత అభివృద్ధితో పాటు నిర్మల్ చరిత్రను వెలుగులోకి తీసుకురావడంలో నిర్మల్ జర్నలిస్టులు తమ వంతు పాత్ర



పోషించాలని వారు గుర్తు చేశారు. సమాజాన్ని మార్చే శక్తి జర్నలిస్టులకు మాత్రమే ఉందని వారు అన్నారు. జిల్లా విజయాలతో పాటు జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నిర్మల్ జర్నలిస్టులను వారు ప్రశంసించారు. మరుగున పడిన నిర్మల్ చరిత్ర మరియు పురాతన చారిత్రక నిర్మాణాలు, భవనాలను వెలుగులోకి తీసుకురావాలని వారు అన్నారు.అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కూన రమేష్, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి ప్రవీణ్ వివేకానంద సేవా సమితి నిర్మల్ స్థాపన లక్ష్యాలు మరియు గుర్తించదగిన పనులను తెలియజేసారు.కోశాధికారి నాయిడి మురళి, ఉపాధ్యక్షులు నూకల గురుప్రసాద్, వరల్ మనోజ్, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, అంక శంకర్, సభ్యులు డాక్టర్ సుచిన్, డాక్టర్ కత్తి కిరణ్, సీఏ సాయి ప్రసాద్, రావుల శ్రీనివాస్, నారాయణ, ఆమేడ రంజిత్, అనుముల అశ్విన్, శ్రీ రామోజీ నరేష్, నాంపల్లి శశివర్ధన్, రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వాస్తవాలు మాట్లాడాలి మానాల మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాకారం చేసిందని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండలంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గోదావరి నిర్మిస్తున్న ఇల్లును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని అన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేసి ఇండ్లు లేని బాధితుల కష్టాలను గుర్తించి నేడు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారని అన్నారు. 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో బహిరంగ చర్చకు సిద్ధమని కేటీఆర్ మాట్లాడుతున్నాడని, హైదరాబాద్లో ఉంటూ డ్రగ్స్ వ్యవహారంలో ఉంటే, గ్రామాలలో జరిగే అభివృద్ధి ఏమి తెలియదని, ఆయన గ్రామాలలో తిరగాలని, అంతేకానీ ముఖ్యమంత్రి పై అవకులు చెవకులు చేస్తే ఊరుకునేది లేదని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నరేందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో

జూలై 07.

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి., కలెక్టరేట్ నిర్మల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వారపు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయంతో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూ భారతి చట్టం అమలును తహశీల్దార్లు కఠినంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు.వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుల అధ్యక్షతన త్వరలో జరగనున్న దిశ కమిటీ సమావేశానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు



పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆమె ఆదేశించారు.జూలై 9న జిల్లా కేంద్రంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓలు, న్యాయ నిపుణులు పాల్గొని చట్టాన్ని విశ్లేషిస్తారని ఆమె చెప్పారు. అంతేకాకుండా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి నెలా 30న పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళాశాలకు ఈఆర్ ఫౌండేషన్ మైక్ సెట్ వితరణ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, 16 వేల రూ.ల విలువగల మైక్ సెట్, సౌండ్ సిస్టమ్ వితరణ చేశారు. ఆయన ఉదారత పట్ల ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్ లు బట్టు నరేందర్, జి.శ్రీనివాస్, ఏ.చంద్రమోహన్, యం.లక్మన్, పి.నరేశ్, జె.గంగాధర్, అర్గుల్ సురేష్, రియల్టర్ రాజేష్, జక్కుల చంద్రశేఖర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.




# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

## -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల



అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వల్ల ప్రహారీ గోడకు ప్రమాదం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ గల్లి లో డ్రైనేజీ వల్ల తమ ప్రహారీ గోడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని బాధితుడు సయ్యద్ అహ్మద్ వాపోతున్నారు. గుట్టపై నుండి వచ్చే వర్షపు నీరు డ్రైనేజీలో ఎక్కువయ్యి తమ ఇంటి పరిసరాల గుండా పారుతోందన్నారు. సంబంధిత అధికారులకు డ్రైనేజీ పెద్దగా కట్టాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని తమ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కోతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవ్వ కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు– పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు–, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు– పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# డాక్టర్ మహమ్మద్ రఫీకి గవర్నర్ చేత పి.హెచ్.డి పట్టా




%సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి

కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో, భూపాల్ పల్లి జిల్లా చిట్యాల మండలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూకల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న డాక్టర్ మహమ్మద్ రఫీ "తెలంగాణలో ఉర్సు జాతరలు %-% ఒక అధ్యయనం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారు, 23 వ స్నాతకోత్సవం లో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టా అందుకున్నారు.ఈ కార్యక్రమానికి శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, హైదరాబాద్ ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ మరియు ఉపాధ్యాయ బృందం, డాక్టర్ మహమ్మద్ రఫీ గారిని హృదయపూర్వకంగా అభినందించారు.ఈ విశిష్ట గౌరవం జూకల్ పాఠశాల గౌరవాన్ని, ప్రతిష్ఠను మరింతగా వెలుగొందించిందని వారు పేర్కొన్నారు.రఫీ పట్టా అందుకోవడం పట్ల తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి జూకల్ గ్రామస్థులు పంచిక భగవాన్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేసారు

# రైతుబంధు డబ్బులు 3.33 లక్షల రూపాయసలను వీధి దీపాలకు విరాళం ఇచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు పట్టణంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని,మక్తల్ నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే ఈ తరం కర్ణుడు భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తనకు వచ్చిన రైతు భరోసా డబ్బులను విద్యుత్ ద్వీపాలను వేయడానికి విరాళంగా ఇచ్చారు.మరోసారి రైతుబందును 3.33 లక్షల రూపాయలను విద్యుత్ ద్వీపాలకు విరాళం ఇచ్చిన మంచి మనసున్న మహొాన్నతమైన వ్యక్తి వాళ్లేమంటారు వీల్లేమంటారు అని చూడకుండా తన మనసుకు నచ్చిన ప్రతి మంచి పనిని,ప్రతి ఒక్కరికి సహాయాన్ని అందించి నియోజక వర్గము యందు పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రతి పార్టీ కార్యకర్తకు అందుబాటులో ఉండే అభ్యునత విలువలు గల వ్యక్తి భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి వీధి దీపాలు లేని నియోజక వర్గంలోని గ్రామాల ప్రాంతాలకు తనకు వచ్చిన రైతు భరోసా నిధులను ఈరోజు తన ధాతృత్వ హృదయంతో విరాళంగా 3.33 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగినది.సహాయం చిన్నది అయిన పెద్దది అయిన సరే ఏ పరిస్థితిలో ఉన్న తన వంతు కృషిని నియోజక వర్గ ప్రజలకు అందించేందుకు ముందుంటానని డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారుఅందులో భాగంగానే ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు బీజేపీ కార్యకర్తల కోరికమేరకు రైతు భరోసా డబ్బులలోని కొంతడబ్బుని ఒక హైమాస్ లైట్ వేయడానికి భూమి పూజ చేశారు, అనంతరం వారంరోజులల్లో హైమాస్ లైట్ వేయిస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.




# స్మరణార్థం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఎలివేటర్ ప్రారంభోత్సవం

సమయజ్యోతి వరంగల్ బ్యూరో

పవిత్ర ఏకాదశి దినాన, శ్రీ రామకృష్ణ సేవా సమితిలో నిఆర్ఐ దాత గాజులపల్లి రవీందర్ రెడ్డి తల్లి గాజులపల్లి సత్తమ్మ స్మారకార్థం 6.50 లక్షల విలువైన ఎలివేటర్‌ను, రవీందర్ తండ్రి గోపాల్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు.సేవా సమితి అధ్యక్షుడ కటంగూరి సత్యనారాయణ రెడ్డి దాత కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్, హనమకొండ ఆధ్యాత్మిక, సామాజిక సంస్థలు కలిసికట్టి మానవ సేవలో ముందుకు రావాలని ఆకాంక్ష వ్యక్తపరిచారు.సాంప్రదాయిక, సామాజిక నాయకులు సేవ, భారతీయ విలువల పరిరక్షణ, సామాజిక బాధ్యత ముఖ్యమని పాఠాలు అందించారు. సిఆర్ ఇ. డి. ఎ. ఐ. వరంగల్ ప్రతినిధులు, సి. ఎస్. ఆర్. కార్యక్రమాల ద్వారా సమాజ సేవకు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.దాత గాజులపల్లి రవీందర్ రెడ్డి శ్రేయోభిలాషి సంస్థకు సహాయం చేయడంలో సంతోషం వ్యక్తం చేసి, నిఆర్ఐల తరపున మరింత సహకారం చేయమని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో దాతలు, సామాజిక సంస్థల ప్రతినిధులను సన్మానించి, భక్తులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మున్సిపల్ చైర్మన్ రంగనేని మనిషా తండ్రి హఠాన్మరణం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న సోమవారం హఠాన్మరణం చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా లచ్చన్న పార్థివదేహానికి ఆయన నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే తో పాటు పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు ఉన్నారు.



# అక్బరుద్దీన్ కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## - బండి సంజయ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఏమన్నారంటే.... అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. “అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్దతి..”అంటూ మండిపడ్డారు. పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన్ కాలేజీ జోలికి పోబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర?త్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా? సంబంధిత అధికారి నిర్ణయమా? స్పష్టం చేయాలి. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి? అట్లయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల ఇండ్లను కూల్చేశారు కదా? వాళ్లు మనుషులు కాదా? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా? అక్బరుద్దీన్ కాలేజీ భవనంపై యాజమాన్యానికి నోటీసులెందుకు ఇవ్వలేదు. వెంటనే ఖాళీ చేయాలని నోటీసులిచ్చి విద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తామంటే సరిపోయేది కదా? ఆ పని ఎందుకు చేయలేదు? ఒక్క అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉందా? పేదలకు విలువ లేదా? కానిస్టేబుళ్లపై దాడి చేసే ఒవైసీ మనుషులకు వాళ్లకు వత్తాసు పలుకుతారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారు. ఇదేం పద్దతి? ఒవైసీ ఆస్తులకు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా? అరాచకాలు చేయవచ్చా? తక్షణమే సీఎం సమాధానమివ్వాలి. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించినం. వీటితోపాటు భీమారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద ఒక్క ఏడాదే(2024-25) 55 లక్షల రూపాయల సీసీ రోడ్లను నిర్మించినం. ఒక్క భీమారం మండలంలోనే మొత్తం 2 కోట్ల 29 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినం. వీటితోపాటు ఎంపీ లాడ్స్ కింద 36 లక్షల రూపాయల వ్యయంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని 11 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్లు వేసినం. నేను ఎంపీగా గెలిచినప్పటి నుండి 291 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించినం. కరీంనగర్ జగిత్యాల 2156 కోట్లతో పనులు ప్రారంభం. త్వరలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయబోతున్నాం. సిఆర్ఐఎఫ్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏటా సగటున 30 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తూ రోడ్లను నిర్మిస్తున్నం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నానని అన్నారు.

# కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

## -ఎమ్మెల్యే జీ ఎం ఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసిన సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు ప్రధానంగా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి డిఈ వెంకటరమణ ఏఈ ప్రవీణ్ సీనియర్ నాయకులు గోపాల్ కృష్ణ శ్రీకాంత్ గోవింద్ కాలనీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

# కళాశాల ప్రవేశాలు పెంచాలి 100 శాతము ఉత్తీర్ణత సాధించాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రభుత్వ ఇంటర్ విద్యా కమిషన్ ప్రత్యేక అధికారిగా వి.రమణారావు, జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారము క్షేత్రస్థాయిలో సందర్శించి, లెక్చరర్ లకు తగు సూచనలు ఇచ్చారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచాలని, విద్యార్థులకు పాఠ్యాంశాలు చక్కగా అర్థమయ్యేలా నూతన బోధన అంశాలతో తరగతులు నిర్వహించాలని, విద్యా సంవత్సరం పర్యవేక్షణ నిధులు వినియోగించి, పేద విద్యార్థులకు నోటుబుక్కులు అందించాలని, 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రిన్సిపల్ విజయ రఘునందన్ ఇన్చార్జి సుబిధ పాల్గొన్నారు.



# బురద రోడ్డు తో తప్పని తిప్పలు

**సమయజ్యోతి న్యూస్ జూలై 07 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని డెడ్రా మాన్కాపూర్ గిరిజాయి ఉమ్మడా తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు భూతై నుండి మొత్తం బురదా మాయం నడక నరకయాతన ప్రభుత్వాలు మారిన గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక గర్భిణీ మహిళలు హాస్పిటలకు వెల్లాలన చాలా ఇబ్బందిగా ఉంది నేటికీ సాంకేతిక రంగాలలో ఎంతో మార్పు వచ్చిన నేటికి మొబైల్ ఫోను టవర్లు లేక ఆగమ గోచరముగా ఉంది గిరిజన గ్రామాల పరిస్థితి పై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని రోడ్డును బాగు చేయాలని బీ టి రోడ్డు నిర్మించాలని గిరిజన గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు



# ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఈనెల 8న వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్టు సిఐ తెలిపినారు. వివిధ కేసులో పట్టుబడిన 7 ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ లో వేలం పాట నిర్వహిస్తారు. వేలంపాటలో పాల్గొనవలసిన వారు వాహన రుసుము పై 50% ఈఎండి చెల్లించాలి.



# ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 151 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద పీర్లకు దట్టీలు పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.



మొహరం పీర్ల పండుగ సందర్భంగా అమరచిత్త పెద్ద పీర్ల మసీదులోని పీర్లకు దట్టీలు పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది పీర్లను దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణ్ గౌడ్, అమరచింత, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, రవి కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్, కార్యదర్శి ఎస్. చిన్న బాలరాజు, బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు శంశీర్, ఎస్. అబ్రహం, కలాం, జింక రవి, హొటల్ రాజేష్, షాన్ వాజ్ ఖాన్, సలాం, మాజీ సర్పంచ్ ఎల్. గోపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్ లెనిన్, ఎస్. పెద్ద బాలరాజు, ఎస్. ఎస్. జాన్, ల్యాబ్ శ్యామ్, ఏ.శరత్, సుమంత్, కోరి శ్రీను, డ్రైవర్ శీను, ఎస్. రఘు, పోతు రాము, తెలుగు రమేష్, సోషల్ మీడియా ఇన్చార్జి శివ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే గూడెంమహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు ఆలయ ధర్మకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం శాలహారం గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు



ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి పిఎసిఎస్ అధ్యక్షులు పాండు మాజీ ఎంపీటీసీ రాజు ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య శ్రీనివాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జస్టిస్ గుఱజాల రాధారాణికి ఘన సత్కారం

సమయజ్యోతి హైదరాబాద్ బ్యూరో




తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా. జస్టిస్ గుఱజాల రాధారాణికి, న్యాయవ్యవస్థలో ఆమె చేసిన సేవలకు, మానవతావాదం, సామాజిక న్యాయం, హేతువాదం పట్ల ఆమె చూపిన దీక్షకు గుర్తింపుగా హైదరాబాద్‌లో కుల నిర్మూలన సంఘం, మానవ వికాస వేదిక, భారత న్యాయవాదుల వృత్తిపరుల సంఘం, విజ్ఞాన దర్శిని, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా బషీరాబాగ్ ప్రెస్ క్లబ్‌లో సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ రాధారాణి, మాట్లాడుతూ, "మానవులు జన్మతః తర్కబద్ధంగా ఆలోచించే జీవులు. హేతువాదం నుండి మానవతా భావనలు పుడతాయి. ప్రతి ఒక్కరూ మానవతావాదులుగా, ప్రగతి శీలవాదులుగా జీవిస్తే నేరాలు, దోపిడీలు, అల్లర్లు తగ్గిపోతాయి," అని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు సాధారణంగా స్వీకరించబడాలని ఆమె అభిప్రాయపడ్డారు. మగాధిపత్య సమాజంలో మహిళలు ఎదగడం ఎంత కష్టం అని వివరిస్తూ, "న్యాయ వ్యవస్థ కూడా ఈ మగాధిపత్యానికి అతీతం కాదు. అలాంటి వ్యవస్థలో నేను నిక్కచ్చిగా నా అభిప్రాయాలను వెల్లడిస్తూ న్యాయాన్ని పాటించాను," అన్నారు. వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, అవసరం లేని సంప్రదాయాలు లేకుండా సరళమైన వివాహం చేసుకున్నామని, పూర్వీకుల నుండి వచ్చిన హేతుబద్ధతను పాటిస్తున్నామని తెలిపారు. ఆమె పిల్లలు కూడా అదే మార్గంలో సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. "మన జీవితాల్లో దేవుడికి అవసరం లేదు. కుటుంబంలో పరస్పర గౌరవం, సమాజం పట్ల బాధ్యత, ఉద్యోగంలో నిబద్ధతే ముఖ్యం," అని స్పష్టం చేశారు. జడ్జిలు తమ తీర్పుల ద్వారానే మాట్లాడాలని, ఆలోచన, చైతన్యం, ఆచరణ %-% మూడూ సమంగా ఉండాలంటూ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి. రజనీ మాట్లాడుతూ జస్టిస్ రాధారాణి జీవితం సావిత్రీబాయి పూలే, జ్యోతిరావ్ పూలే ఆశయాలకు అద్దం పడుతుందని, ఆమె జీవితం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. కత్తితో సాధ్యం కానిది కలంతో సాధించగల శక్తి ఆమెలో ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలి ఎస్పీ సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ చైతన్య, ఆయా ప్రాంతాల క్షేత్రస్థాయి అధికారులతో పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 27 ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని ప్రజలను వినియోగించుకోవాలని అన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులు ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పలు అభవృద్ధి పనులను సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావ్, ఎంపీ సురేశ్ కుమార్ షట్కార్, నారాయణ్ ఖెడ్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ లతో కలిసి ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జక్రాన్ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

జక్రాన్ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యవర్గం ఎంపిక జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా గన్న లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా సోప్పరి సుధీర్ ను ఎన్నుకున్నారు. తమ ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, నాయకులు కాటిపల్లి నర్సారెడ్డి, సొప్పరీ వినోద్, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, నట్ట తిరుపతి బొంబాయి రాజు, తిట్ల అనిల్, గన్న శ్రీనివాస్, మోతే సాయిలు, గన్న గంగారం, బుయ్య గంగాధర్, కుసురుద్దీన్, పొన్నాల భువనేశ్వర్, సొప్పరీ పోశెట్టి, మాడవేరి శంకర్ పాల్గొన్నారు



# వెంగల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రానికి చెందిన వెంగల్ రెడ్డి, గత రెండు రోజుల కిందట గుండెపోటుతో మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ భూషణ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు అమరచింత మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, రవి కుమార్ యాదవ్,మాజీ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు కె. జి. జయ సింహా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి మస్తీపురం బాల్ రెడ్డి, ఎస్. అబ్రహం తో పాటు వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సంపదను పునరుద్ధరణ

## ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి

## అప్పుడే లక్ష్యం చేరుకోగలం

**నిజామాబాద్,జూలై7(సమయజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్య వంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకు పోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

# మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

## బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు

**వాషింగ్టన్,జూలై7(సమయజ్యోతి):**

వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించి నట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

### మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన-అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిని అధికారులు

## నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన

**సంగారెడ్డి,జూలై 7(సమయజ్యోతి):**

పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది..

# గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

## వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి

**కామారెడ్డి,జూలై7(సమయజ్యోతి):**

వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు.

# మంచీ చెడుల విశ్లేషణ !

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై7(సమయజ్యోతి):**

జీవితం అంటేనే మంచిచెడుల కలయిక. మంచిని ఎంచుకుంటే సుఖయంగా, చెడును ఆచరిస్తే కష్టాలమయంగా మారుతుంది. దీనికి ఎవరినో అడగాల్సిన పనిలేదు. మన మనసే ఏది మంచో ఏది చెడో ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటుంది. మనుషుల్లో మనకు ఇద్దరు కనిపిస్తారు. ఒక్క మనిషిలో ఇద్దరా... ఎలా? అవును. ఆ ఇద్దరిలో ఒకడు మంచివైపు లాగుతుంటాడు. మరొకడు చెడువైపు లాగుతుంటాడు. ఆ ఇద్దరు మనుషులకు ప్రతీకలే ఈ మంచి, చెడులు. మనిషి జ్ఞానాన్ని ఆర్జించినప్పుడు, మనసులోని చెడును బయటికి తరిమేసే అవకాశం కలుగుతుంది. అజ్ఞాని అయినవాడి ప్రవృత్తి ద్వంద్వంగా కొనసాగుతుంటుంది. అతడి ఆలోచనా విధానం అస్తవ్యస్తంగా ఉంటుంది. పరిణతి పొందని మనసు ఏదో ఆలోచిస్తూంటుంది. పైకి మాట తీరు మరోలా ఉంటుంది. ఆంతర్యంలోని ఆలోచనకు, మాటకు పొంతన ఉండదు. పైకి అతి వినయం చూపించేవాడి లోపల ధూర్తుడు తిష్ఠవేసుక్కూర్చుంటాడు. కామ క్రోధాల్లో ఏదో ఒకటి అతణ్ని ఆడిస్తూనే ఉంటుంది. అటువంటి వాణ్ని లోకం ఓసారి నమ్మినా రెండోసారి నమ్మదు. అందువల్ల మంచీ చెడులను మనమే విశ్లేషించుకునే అవకాశం భగవంతుడు ఇచ్చాడు. దానిని తర్కించుకునే అవసరం ఉంది. అప్పుడే మంచివైపు అడుగువేయ గలుగుతాం.

# మహిళా స్వయం సహాయక గ్రూపుల బీమా

## ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):**

మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ఎస్‌హెచ్‌జీలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపిచీఫ్

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఆ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

## రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి

## డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు

**లక్నో,జూలై7(సమయజ్యోతి):**

ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శిం చారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.





# జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

## పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక

## ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం

**తిరువనంతపురం,జూలై7(సమయజ్యోతి):** పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు- కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది.తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు- జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు- చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. మంచి ఉద్దేశంతో చేసిన కార్యక్రమమని.. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడదన్నారు.జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు- పలు సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

**క్రీడా వసతులకు నిధులు కేటాయించండి**

**కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సిఎం వినతి**

**న్యూఢిల్లీ,జూలై7(సమయజ్యోతి):** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.



# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

## అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ-స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిన్నారి హత్యను ఛేదించిన పోలీసులు

## చిన్నమ్మే హత్య చేసినట్లు గుర్తింపు

**జగిత్యాల,జూలై7(సమయజ్యోతి):** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు- గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు- చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత

## ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

**విజయవాడ,జూలై7(సమయజ్యోతి):** వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శ్వాస తీసుకోవడంలో వంశీ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన కుటు-ంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయన్ని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు- తెలుస్తుంది. మరికొద్ది రోజుల పాటు- ఆయనకు చికిత్స అందించాల్సి ఉంటు-ందని వంశీ కుటు-ంబ సభ్యులకు వైద్యులు స్పష్టం చేసినట్లు- సమాచారం. అయితే ఈ అంశంపై వైద్యులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది. దీంతో 137 రోజుల తర్వాత వల్లభనేని వంశీ ఇటీ-వల జైలు నుంచి విడుదలయ్యారు. అదీకాక అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇరు వర్గాల వాదనలను సుప్రీంకోర్టు విని.. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో సైతం వంశీకి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష నగదు, ఇద్దరు వ్యక్తుల షూరిటీ-తోపాటు- వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ వంశీకి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

# గవర్నర్ పర్యటనతో పలువురు విద్యార్థి నేతల అరెస్ట్

**వరంగల్,జూలై7(సమయజ్యోతి)** ఐ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కాకతీయ యూనివర్సిటీ- 23వ స్నాతకోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా వరంగల్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. గవర్నర్ పర్యటనను అడ్డుకుంటారన్న అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. వారిని కాకతీయ యూనివర్సిటీలోని పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడంతో వరంగల్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు. తమను అక్రమంగా నిర్బంధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు దిక్కులేదు

**అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):** తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.

# గ్రూప్-1 పై వాదనలు పూర్తి

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):** తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

# తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):** తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

# యువతని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

## ఆస్పత్రిలో చావుబతుకలు మధ్య యువకుడు

**హైదరాబాద్,జూలై7(సమయజ్యోతి):** ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్నకోపంతో యువతని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# తోటలో దాచిన గంజాయి పట్టివేత

**భద్రాచలం,జూలై7(సమయజ్యోతి):** అశ్వరావుపేట, దమ్మపేట మండలాల సరిహద్దు గ్రామమైన అచ్యుతాపురం సమీపంలోని ఓ ఆయిల్ పామ్ తోటలో సోమవారం ఉదయం భారీగా గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు సిద్ధం చేసి దాచిటనట్లుగా గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆయిల్‌పామ్ తోటను ఆనుకొని ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి 44 ప్యాకెట్ల గంజాయిని దాచి ఉంచాడు. ఆదివారం రాత్రి భారీగా వర్షం కురవడంతో.. కాలువలో ప్యాకెట్లు పైకి తేలాయి. ఉదయాన్నే తోటలోకి వచ్చిన యజమాని పంట కాలువలో ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లు- అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకువచ్చారు అనే అంశాలపై విచారణ సాగిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

# పని గంటల పెంపు GO నెం. 282 ను రద్దు చేయాలి..

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్..

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

**వలిగొండ జులై 7**

**సమయజ్యోతి**

కార్మికుల శ్రమను దోచుకోవడానికి 8 గంటలు ఉన్న పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం రోజు వలిగొండ మండల కేంద్రంలో జరిగిన ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం సల్వాద్రి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, లేబర్ కోడ్ అమలులో భాగంగా Go నెంబర్ 282 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంల పనివిధానం రద్దు చేసి 10 గంటల పని విధానం అమలు చేయాలని విడుదల చేసిన Go నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్మిక వర్గం పై తన మార్క్ రాజకీయాల్ని చూపిస్తున్నారని ఇది దుర్మార్గమైన టువంటిది చర్య అని, సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదని అన్నారు. నెలకు 26,000 రూపాయలు కనీస



వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రతతో పాటు అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐటీయూసీ మండల బాధ్యులు సల్వాద్రి రవీందర్, ఆటో యూనియన్ అధ్యక్షులు కనకబోయిన ఆంజనేయులు, సిపిఐ నాయకులు బోడిగే సుదర్శన్, కూరెళ్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దండోరా జెండా అన్ని వర్గాలకు పోరాటానికి ఆదర్శం

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ

**మల్కాజిగిరి జూలై 07 సమయజ్యోతి**

దండోరా జెండా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజును పురస్కరించుకొని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ వసంతపురి కాలనీలలో ఎమ్మార్పీఎస్ బస్తీ కమిటీలు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మణ్,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జ్ శివ కుమార్ మాదిగలు హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించిన నుంచి అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన ఉద్యమించారని ఎస్సీ వర్గీకరణ కాకుండా ఆరోగ్యశ్రీ, రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,వృద్ధులు విగతంతువుల పెన్షన్, ఒక్కరికి ఆరు కిలోల రేషన్ బియ్యం ఇలా అనేక సమస్యల పైన పోరాడి సాధించిన పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగదని దండోరా జెండాని ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు.ఈ కార్యక్రమాలలో నాయకులు నర్సింగ్ రావు, నవీన్, అంబేద్కర్ సోషలు, రామచందర్, తలబస్తీ కమిటీ నాయకులు కృష్ణ, నరేష్,మనోహర్, రాజేష్, వసంతపురి కాలనీ రమేష్, మాదాసు ఆంజనేయులు, బాల నరసింహ, కృష్ణా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు, అమరచింత మండలాల్లో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

## - ఆయా గ్రామాల్లో హైమాస్ లైట్ల ఏర్పాటుకై రూ. 3.33 లక్షల విరాళం

## - లక్ష్మీ కాంత్ రెడ్డిని అభినందించిన ఆత్మకు అమరచింత గ్రామస్తులు

**మక్తల్, జులై 7**

**సమయజ్యోతి**

కార్యకర్తల అభీష్టం మేరకు మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు అమర్జంత మండలాల్లో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి పర్యటించారు. ఇట్టి పర్యటనలో భాగంగా కొన్ని గ్రామాలలో హైమాస్ లైట్స్ వేయించడానికి తనకు ప్రభుత్వం ద్వారా వచ్చిన రైతుబంధు డబ్బులను 3.33 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి మరోసారి తన దాతృత్వాన్ని, ఉదారత్వాన్ని చాటుకున్నారు డా:.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.అనంతరం ఆత్మకూరు పట్టణంలో మండల బీజేపీ అధ్యక్షుడు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో జరిగిన డా:. బాబు జగ్జీవన్ రామ్ వర్ధన్తి సందర్భ ముగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి. అనంతరం ఆత్మకూరు లోని 5 వ వార్డులో హైమాస్ లైట్ కి భూమి పూజ చేసి, వారం రోజులల్లో లైట్ వేయిస్తానన్నారు. అమరచింత మండలంలో బీజేపీ మండల అధ్యక్షురాలు డా:.మంగా లావణ్య ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ పదాధికారుల సమక్షములో పాల్గొని దివంగత డా. శ్రీ.శ్యామాప్రకాష్ ముఖర్జీ జయంతి కార్యక్రమంలో.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పద్మశాలి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అమరచింత, ఆత్మకూరు మున్సి పాల్టీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండోల డైరెక్టర్ల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టరేట్ బిరుదు పొందిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డిని సన్మానించారు ఆత్మకూరు మరియు అమరచింత మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు.ఇట్టి కార్యక్ర మాలలో జిల్లా నాయకులూ,ఆయా మండలాల నాయకులూ, కార్యకర్తలు,మాజీ మండల అధ్యక్షులు, పదాధికారులు,నూతనంగా ఎన్నుకో బడిన మండల కమిటీ సభ్యులు పాల్గొని బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.







# వావిలాల శివ కేశవుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం

**హైదరాబాద్, జూలై 7 సమయజ్యోతి**

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పరమ భక్తుడైనటువంటి వావిలాల శివకేశ్వర ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమానికి భావించారు. ప్రతి బుధవారం అఖిల భారత దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అయ్యప్ప స్వామి ఆలయాల్లో భజన కార్యక్రమం అనంతరం అల్పాహార కార్యక్రమం ఎలా నిర్వహిస్తారో అదే తరహాలో బావిలాల శివకేశవులు ప్రతి సోమవారం అయ్యప్ప స్వామి తరపున భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావిస్తున్నారు ఇట్టి ప్రసాద వితరణ కార్యక్రమం లక్ష్మీ నగర్ పర్వతపుర మేడ్చల్ మల్కాజ్గిరి బీబీనగర్ వీధులలో భక్తులకు ప్రసాద వితరణ భావిస్తుంటారు ఆ భగవంతుడు వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు కాపాడాలని భక్తులు వేడుకొలుపు చేశారు.







# వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## - ఆలయంలో విశేష పూజలు

**నారాయణపేట, జూలై 7 సమయజ్యోతి**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ బండి వేణుగోపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె చంద్రకాంత్ ల ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు గమనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరము ఎంతో వైభవంగా జరుగుతాయని ఇట్టి బ్రహ్మోత్సవాలలో భక్తులు తమ తమ మొక్కలను చెల్లించుకునేందుకై బారులు తీరుతారని వారన్నారు. భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారి ఈ ప్రాంతంలో వెలుగొందడం ఎంతో విశేషమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ కథలప్ప గడ్డం వినోద్ జరంగ్ రాము మసి పవన్ సిద్ధాన్ లక్ష్మణ్ గొల్ల లక్ష్మణ్ ఆవుటి వీరేష్ ఆలయ కమిటీ సభ్యులు బోకుల రాజు చెట్టు కింది సాయప్ప ఆకుల వెంకటప్ప మేస్త్రి పోలమోల అంజప్ప బాపనపల్లి రాములు ఆకుల నాగేందర్ పాల్గొనడం జరిగినది.





# ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/జూలై 7 (సమయజ్యోతి)**

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ 31వ ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు జరుపుకొని ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మాదిగల జాతిపిత,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ మాదిగల అభ్యుదయానికి చేసిన పోరాటం అపూర్వమని చెప్పారు.ఏబిసిడి వర్గీకరణ కోసం ఆయన జరిపిన ఉద్యమమే,నేడు రాజకీయాల్లో,ఉద్యోగాల్లో, విద్యలో మాదిగలకు లబ్ధి చేకూర్చిందని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కూడా ఆయన హక్కుల పోరాట ఫలితంగా అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.ఆయన పోరాటం వల్లనే,తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు యడారపు భూపతి.ఉపాధ్యక్షులు యాడారపు దేవరాజు.సంయుక్త కార్యదర్శి ఎడ్ల ఎల్లం. ప్రధాన కార్యదర్శి కుంట వినోద్.నక్క వేణుగోపాల్.నక్క ప్రశాంత్.కుంట లక్ష్మణ్.ఎడ్ల సాగర్.కుంట నిఖిల్.కుంట రవి.ఎడ్ల ప్రసాద్.ఎడ్ల నరేష్.ఎడ్ల రాజయ్య.డ్రైవర్ నరసయ్య.నక్క చక్రపాణి.కుంట రాజమల్లయ్య.కుంట కనకయ్య.బుడిగెల నాగరాజు.ఎడ్ల రంజిత్.ఎడ్ల శేఖర్ బుడిగెల రాములు.బుడిగెల రాజయ్య.ఎడ్ల ముత్తయ్య.యడరపు రాజయ్య.మరియు ఇతర సంఘాల నాయకులు వంగ రవీందర్ రెడ్డి.చెవుల మల్లేశం.కోలరాజు.కాలువ శివశంకర్.కావేటి మల్లయ్య.బోనకొండ వైకుంఠం.బోనకొండ రాజు.బోనకొండ లక్ష్మణ్.గాడిచర్ల నర్సింలు.దౌతు కిషన్.గాదం శంకరయ్య.తదితరులు పాల్గొన్నారు ఇ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



# గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

## వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి

**కామారెడ్డి,జూలై7(సమయజ్యోతి):** వాతావరణంలో అసమానతలు తొలగిం చేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు.

# శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

**వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి**

**గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి**

**జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం**

**మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు**

న్యూఢిల్లీ,జూలై7(సమయజ్యోతి): గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం దిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళు న్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహాకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

# ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా

**పల్నాడుపర్యటనలో ముగ్గరుని పొట్టన పెట్టుకున్న జగన్**

**నెల్లూరుపర్యటనలో మండిపడ్డ మంత్రి లోకేశ్**

నెల్లూరు,జూలై7(సమయజ్యోతి): ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని.. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారని మండిపడ్డారు. 'జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు' అంటూ ఫైర్ అయ్యారు. వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బ్లేడ్ బ్యాచ్‌ను, గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా అని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరి-కై-నా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు.



# దేశంలోనే ఎపి పాఠశాలలు ముందుండాలి

**విద్యలో నెంబర్‌వన్ చేయడమే నా లక్ష్యం**

**అందుకే ఛాలెంజ్‌గా విద్యాశాఖను చేపట్టా**

**వీఆర్ స్కూల్ ప్రారంభోత్సవంతో మంత్రి లోకేశ్**

నెల్లూరు,జూలై7(సమయజ్యోతి): ఎపిలో స్కూళ్లను భారతేధంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతానని విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నారు. స్కూళ్లను ఆధునీకరించి, విద్యాను అందరికీ అందించాలన్న లక్ష్యంతో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునేటప్పుడు.. కష్టమైన శాఖ ఎందుకు తీసుకున్నారని చాలా మంది నన్ను అడిగారు. పవిత్రమైన బాధ్యతతో స్వీకరించిన పనిని ఇష్టంగా చేస్తున్నా. ప్రైవేటు- పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నా. యూనిఫామ్‌లు, మౌలిక సదుపాయాలతో పాటు- అన్నింటిని మెరుగుపరిచాం. ప్రపంచంతో పోటీ-పడేలా విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు. భూమి కంటే ఎక్కువుగా మన భారం మోసేది అమ్మ అని.. అందుకే తల్లికి వందనం పేరుతో తల్లిని గౌరవిస్తూ ముందుకు వెళుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లాలోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను చూస్తే దేవుళ్లు గుర్తొస్తారని తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ పాఠశాల ఆరు నెలలు కిందట ఘోరమైన పరిస్థితి చూస్తే చాలా ఆశ్చర్యపడ్డానని... ఇప్పుడు చూసి అసూయపడుతున్నట్లు- చమత్కరించారు. చాలా చక్కగా మంత్రి నారాయణ వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని అభినందించారు. నెల్లూరులోనే ఇలాంటి అత్యాధునిక స్కూల్ ఎక్కడా లేదని... అందుకే ఇక్కడ చేరామని పిల్లలు చెబుతున్నారన్నారు. సౌత్ ఇండియాలో ఇన్ని వసతులు ఉన్న స్కూల్ మరొకటి ఉండదేమో అని చెప్పుకొచ్చారు. మంత్రి నారాయణ, ఆయన కుమార్తె శరణి చేసిన కృషి చాలా గొప్పదని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలో పేద కుటుంబమే ఉండకూడదని... ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని సీఎం చంద్రబాబు 4 తీసుకొచ్చారని తెలిపారు. మంగళగిరిలో ఓడిపోయినప్పుడు బాధపడ్డానని.. కానీ గెలవాలనే లక్ష్యంతో కష్టపడి, అత్యధిక మెజార్టీతో గెలుపొందానని వెల్లడించారు. అందరూ వద్దన్నా కూడా కష్టమైన విద్యాశాఖ తీసుకున్నానని తెలిపారు. ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి వాళ్లు ఇదే పాఠశాల నుంచి వచ్చారన్నారు. మూతబడిన ఈ హైస్కూల్‌ను తిరిగి తెరిపించిన ఘనత మంత్రి నారాయణదే అన్నారు. నెల్లూరులో వీఆర్ మోడల్ పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని, లైబ్రరీలో పుస్తకాలను లోకేశ్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా తీసుకొని పాఠశాల ప్రారంభానికి నారాయణ తీవ్రంగా కృషి చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు పాఠశాలను తాను దత్తత తీసుకున్నట్లు- చెప్పారు. పట్టుదల, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చన్నారు. సవాళ్లను స్వీకరించేందుకు అలవాటు పడాలని చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడిపోయా.. కసిగా పనిచేశా. ఐదేళ్లు కష్టపడ్డా.. దాని ఫలితమే ఎప్పుడూ రాని మెజారిటీతో గెలిచానని అన్నారు. అంతకుముందు పీ4 కార్యక్రమానికి ముందుకొచ్చిన పొంగూరు శరణి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డిని లోకేశ్ సత్కరించారు.

# వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి

**బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహిస్తోన్న జగన్**

**రప్పా, రప్పా అంటే భయపడతామా?**

**నెల్లూరులో కర్యాకర్ల భేటీలో లేకేశ్ వెల్లడి**

నెల్లూరు,జూలై7(సమయజ్యోతి): వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త అని మంత్రి లోకేశ్ అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. అంజిరెడ్డి తాత, మంజులా రెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించ కూడదన్నారు. తనను అనేక విధాలుగా అవమానించారని.. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశామన్నారు. దేశ చరిత్రలో 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుందని... ఇందుకు కారణం కార్యకర్తలే అని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్య కర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కార్య కర్తల సమస్యలు తెలుసు కునేందుకే సమావేశాలు ఏర్పాటు- చేయడం జరుగు తోం దన్నారు. ఏదైనా నిర్ణయంలో సమస్యలు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని కార్యకర్తలకు మంత్రి లోకేష్ తెలిపారు. 'నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని' పేర్కొన్నారు. 'నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి' అని లోకేష్ పిలుపునిచ్చారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీ-న్లు, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అందజేస్తున్నట్లు- మంత్రి వెల్లడించారు. అలాగే డీఎస్సీ ద్వారా ఆగష్టు నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ల్యాండ్ -టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నామని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. జగన్ రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు- 11 అయ్యాయనన్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని... బాధ్యతగా పనిచేయాలని.. మార్పు కోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలని కార్యకర్తలకు మంత్రి లోకష్ దిశానిర్దేశర చేశారు. సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1,500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అంతు ముందు మంత్రులు లోకేశ్, ఫరూక్,ఆనం, నారాయణ తదితరులు రొట్టెల పండుగలో పాల్గొన్నారు.



# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

**మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

అనంతపురం,జూలై 7(సమయజ్యోతి): ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

**ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం**

అమరావతి,జూలై7(సమయజ్యోతి): అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త -టె-క్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను జూన్ 30 ప్రకటించింది ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు- తెలిపింది ప్రభుత్వం.. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వూ చిప్ ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు- ఉత్తర్వుల్లో తెలిపింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్ లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం..

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

**కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం**

అమరావతి,జూలై7(సమయజ్యోతి): మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్లు చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు- చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు. ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సరిగా ఆదుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం మామిడిన మద్దతు ఇచ్చి కొనుగోలు చేస్తోందని అన్నారు.

# నీ కొడుకు అయితే ఇలాగే చేసే వాడివా?

**భగవంతుడిని ప్రశ్నిస్తూ యువకుడి సూసైడ్ నోట్**

సిరిసిల్ల,జూలై7(సమయజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# తప్పులు లేకుండా ఓటర్ల జాబితా

**బూత్‌లెవల్ అధికారులతో బాధ్యత-ఎలక్టోరల్ రిజిస్టేష్రన్ ఆఫీసర్**

విజయవాడ,జూలై7(సమయజ్యోతి): దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని పశ్చిమ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రవీంద్రావు అన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్టరల్ అధికారి, ఆదేశాల మేరకు సోమవారం 79- విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు నగరంలోని పొట్టి శ్రీరాములు చల వాది ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే శిక్షణా తరగతులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్వో) ఏ రవీంద్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ,ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు లో ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. జాబితాలో మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి విచారణ అనంతరమే నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటు-ందన్నారు. జాబితా రూపొందించడంలో ఎన్నికల నియమావళి పాటించవలసి ఉంటు-ందని అన్నారు. రోజుకు 50 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఇఆర్వో ఏ. రవీంద్ర రావు అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి షేక్. ఇస్మాయిల్ , బిఎల్ ఓలు హాజరయ్యారు.




# ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్

టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహారాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహారాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరపున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.

# 58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందుకుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరుగనుంది.608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2-2-99-6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం. మిగతా బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు. ఆఖరి రోజు మ్యాచ్‌ను డ్రాగా చేసుకోవాలని జేమీ స్మిత్ (88) తీవ్రంగా ప్రయత్నించినా అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి.'

# టీమిండియా సమష్టి విజయం




మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత శుభ్‌మన్ గిల్, జట్టుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీనికి తోడు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో జస్ప్రీత్ బుమ్రా కూడా ఆడలేదు. ఆ తర్వాత భారత్ బౌలింగ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వారు 20 వికెట్లు తీసుకోగలరా అని చాలా మందికి అనుమానం. కానీ ఆ అనుమానాలు తప్పని ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ నిరూపించారు. అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇది టీమ్ ఇండియాకు తొలి విజయం. ఈ విజయం టీమిండియా సమష్టి విజయంగా చెప్పాలి. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో మనస్సులు గెలుచుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) సాధించిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే జోరు కొనసాగించాడు. సెంచరీ (161)తో దుమ్మురేపాడు. ఒక టెస్ట్‌లో అత్యధిక పరుగులు (430) చేసిన మొదటి భారతీయుడు, ప్రపంచంలోనే రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ కోసం గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.మొదటి ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఆకాష్ దీప్ వరుసగా 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఆ తర్వాత మహ్మద్ సిరాజ్ కూడా సత్తా చాటాడు. సిరాజ్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పని పట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాష్ దీప్ 4 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఇది విజయానికి ప్రధాన కారణం. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ 6 వికెట్లు తీసి మ్యాచ్‌లో తన 10 వికెట్లు పూర్తి చేశాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కొక్క వికెట్ తీశారు. మొదటి టెస్ట్‌లో భారత్ ఓడిపోవడానికి ఒక కారణం పేలవమైన ఫీల్డింగ్. ఆటగాళ్ళు 8 క్యాచ్‌లు వదిలేశారు, రెండో టెస్ట్‌లో మాత్రం టీమిండియా తప్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫీల్టింగ్‌లో పురోగతి కనిపించింది. పరుగులు ఆపడం నుంచి స్లిప్‌లో మంచి క్యాచ్‌లు పట్టడం వరకు అన్నింటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ టెస్ట్‌లో మంచి ఫీల్డింగ్ కూడా విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.మొదటి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో భారతదేశం లోయర్ ఆర్డర్ పేలవంగా బ్యాటింగ్ చేసింది. కనీసం పోరాడకుండానే బ్యాట్‌లు ఎత్తేశారు. దీంతో ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయాయి. ఇది మొదటి టెస్టు ఓటమికి ఒక కారణంగా మారింది. టాప్ ఆర్డర్ బాగా రాణించినప్పటికీ కనీసం వంద పరుగులు కూడా లోయర్ ఆర్డర్ చేయకపోవడం నిరాశ పరిచింది. కానీ రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) ముఖ్యమైన పాత్ర పోషించారు. మంచి ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోర్(587)చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జడేజా 69 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు.రెండు ఇన్నింగ్స్‌లలో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ పరుగులు చేయడంలో వారు ఫెయిల్ అయ్యారు. బౌలర్లకు అంతగా సహకరించని పిచ్‌లోకూడా భారత్ బౌలర్లు అద్భమతైన బంతులు వేశారు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించారు. టాప్ 4 బ్యాట్స్‌మెన్ గురించి మాట్లాడితే, జాక్ క్రాలీ (19), బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0), జో రూట్ (22) మంచి ప్రారంభం ఇవ్వలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో క్రాలీ (0), డకెట్ (25), పోప్ (24), రూట్ (6) త్వరగానే పెవిలియన్‌కు చేరుకున్నారు.

## ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా

అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది.ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు.జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు.క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్స్ట్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.



# శుభమన్ గిల్‌కు బహుమతిగా మద్యం బాటిల్




భారత క్రికెట్ యువ సంచలనం శుభమన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అదరగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా సెంచరీ చేసి మెరుపులు మెరిపించాడు. ఈ అద్భుతమైన ఆటతీరుకు గాను తనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. అయితే, సాధారణంగా ఇండియాలో అద్భుతంగా ఆడిన వారికి స్పాన్సర్లు పెద్ద మొత్తంలో డబ్బు చెక్కులు ఇస్తారు. కానీ, ఇంగ్లాండ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుగా మద్యం లేదా షాంపేన్ బాటిళ్లను బహుమతిగా ఇస్తారు. శుభమన్ గిల్‌కు కూడా అదే ఇచ్చారు. అయితే అతనికి లభించిన మద్యం బాటిల్ ధర రూ.21,000 పైగా ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో శుభమన్ గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంటే, ఈ టెస్టులో అతను మొత్తం 430 పరుగులతో టీమిండియా భారీ స్కోర్ చేయడానికి సాయపడ్డాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా భారత్ ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించింది. గిల్ ఆటను క్రికెట్ నిపుణులు కూడా ప్రశంసించారు. అతడిని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా సెలక్ట్ చేశారు. గిల్‌కు మెడల్ తో పాటు, ఒక మద్యం బాటిల్ కూడా బహుమతిగా వచ్చింది. ఇది ఇంగ్లాండ్ అవార్డు గెలుచుకున్న వైన్ అని, దీని ధర భారత కరెన్సీలో రూ.21,000 కంటే ఎక్కువ ఉంటుందని తెలిసింది.శుభమన్ గిల్‌కు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ రికార్డుల నెలవుగా నిలిచింది. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ తన సెంచరీ, డబుల్ సెంచరీతో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ఒకే టెస్టులో 430 పరుగులు, వన్డేలో 208 పరుగులు, టీ20లో 126 పరుగులు చేసిన క్రికెట్ చరిత్రలో ఏకైక ఆటగాడిగా గిల్ నిలిచాడు. అంతేకాకుండా ఒకే టెస్టులో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా శుభమన్ గిల్ నిలిచాడు. కెప్టెన్‌గా శుభమాన్ గిల్ చేసిన 269 పరుగుల ఇన్నింగ్స్ ఒక భారతీయ కెప్టెన్‌కు ఇదే అతిపెద్ద ఇన్నింగ్స్. ఒకే టెస్టులో 250, 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా గిల్ రికార్డు సృష్టించాడు. స్పష్టంగా, గిల్‌కు రెండో టెస్టు చాలా విధాలుగా స్పెషల్ అనే చెప్పాలి. ఇప్పుడు లార్డ్స్ టెస్టులో కూడా గిల్ నుంచి ఆయన అభిమానులు మరో మంచి ప్రదర్శన ఆశిస్తున్నారు.

# కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్



టీమిండియా విజయం సాధించాలంటే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. కుల్దీప్ యాదవ్ టీమిండియాకు ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా భారత తుది జట్టు గురించి మాట్లాడిన మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'భారత స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో ఇన్నింగ్స్‌లో చెరో వికెట్ పడగొట్టారు. అయితే కుల్దీప్ యాదవ్ లేకుండా టీమిండియాకు 20 వికెట్ల పడగొట్టే సామర్థ్యం ఉందా? కుల్దీప్ యాదవ్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడనుకుంటున్నా. అతను తుది జట్టులోకి వస్తే ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడనేది నా అంచనా. రెండో టెస్ట్‌లోనే అతనికి అవకాశం దక్కుతుందని భావించా.'అని మైఖేల్ క్లార్క్ తెలిపాడు.పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో ఆసక్తికరంగా ఉందని క్లార్క్ తెలిపాడు. 'నితీష్ కుమార్ రెడ్డి ఏం చేస్తారో? అతన్ని కొనసాగిస్తారా? పక్కనబెడుతారా? చాలా ఆసక్తికంగా ఉంది. రెండో టెస్ట్‌లో అతను అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై అతని సత్తా ఏంటో మనమంతా చూశాం.అతను జట్టుకు కావాల్సిన పరుగులు చేయడంతో పాటు కావాల్సిన ఓవర్లు బౌలింగ్ చేయగలడు. కానీ ప్రస్తుతం టీమ్‌మేనేజ్‌మెంట్ అతని గురించి సమాలోచనలు చేస్తుంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు కాబట్టి బౌలింగ్ విభాగంలో ప్రసిధ్ కృష్ణపై వేటు పడవచ్చు. బుమ్రా కోసం అతన్ని తుది జట్టు నుంచి తప్పించవచ్చు.'అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నాడు.

# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం




కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి.రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

## స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన



పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.

# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ - చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.



# చిరు సినిమాలో నటిస్తున్నా: వెంకటేశ్



స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకీ చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటు-ంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు- మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి - చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు- బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.

# మళ్లీ టీవీ షోల్లో పాల్గొంటున్న స్మృతి ఇరానీ



మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. ట-వీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు- వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు- బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు- పెట్టు-కున్నది. బంగారు ఆభరణంతో పాటు- బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీ-వీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు- ఆమె వెల్లడించారు. టీ-వీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685